ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

• ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మాల్, ఫిబ్రవరి 24 : ఆడపడుచులకు అండగా ప్రభుత్వం ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి, షాదీముబారాక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, తాసీల్దార్ శంషుద్దీన్, ఎంపీడీఓ సుజాత, ఆర్ఐ యాదగిరి, మాజీ జడ్పీటీసీ జటావత్ హరినాయక్, శ్రీశైలం పాల్గొన్నారు.

కుమారస్వామికి ఓయూ డాక్టరేట్

కుమారస్వామి

మునుగోడు, ఫిబ్రవరి 24 : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన గుంటక కుమారస్వామికి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి పర్యవేక్షణలో 'తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ కళాశాలల గ్రంథాలయాలపై అధ్యయనం' అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంథం సమర్పించగా పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు తెలిపారు. కుమారస్వామి డాక్టరేట్ సాధించడంపై యూనివర్సిటీ ప్రొఫెసర్లు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు అభినందనలు తెలిపారు.

సమస్యలను పరిష్కరించండి

• సీఎంకు ప్రత్యేక ఉపాధ్యాయుల వినతి

ముఖ్యమంత్రికి సమస్యలను వివరిస్తున్న శ్రీనివాసులు

చిట్యాల, ఫిబ్రవరి 24 : ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. త్వరలో ప్రకటించబోయే ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టుల్లో అర్హతను బట్టి ఐఈఆర్‌పీలను ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల్లో విలీనం చేసి తమను క్రమబద్ధీకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం విద్యాశాఖ అధికారులు, న్యాయ నిపుణులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి విజయాచారి, కోశాధికారి సీహెచ్ దామోదరాచారి, మల్లేశ్, సునీత, జయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం : జడ్పీటీసీ

గౌతమ్ హైస్కూల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్పీటీసీ రాంరెడ్డి

తిప్పర్తి, ఫిబ్రవరి 24 : విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని గౌతమ్ హైస్కూల్ 8వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో విద్య అభ్యసించేలా చూడాలని, పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి, కరస్పాండెంట్ రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రొట్టెల రమేశ్, జాకటి మోష, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ముత్తినేని శ్యాంసుందర్ పాల్గొన్నారు.

బీఎస్పీ గుర్రంపోడు మండల కమిటీ

గుర్రంపోడు, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని ఆర్ ఎండ్ బీ బంగ్లాలో బీఎస్పీ మండల కమిటీని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలె శ్రీను, కార్యదర్శిగా పాలడుగు శశిధర్‌కుమార్, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామని, అన్ని మండల కమిటీలను ఎన్నుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పోలె సుధాకర్, పోలె ప్రవీణ్, పోలె రాకేశ్ పాల్గొన్నారు.

రేపు నల్లగొండ మున్సిపల్ బడ్జెట్ సమావేశం

నీలగిరి, ఫిబ్రవరి 24 : నల్లగొండ మున్సిపల్ బడ్జెట్ సమావేశం ఈ నెల 26న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సభ్యులు సకాలంలో, అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

TO-LET
★హుజూర్ నగర్, మెయిన్ రోడ్ నందు 6 షాపులు రెంటుకు కలవు. ఈ ఫోన్ నెంబర్ నందు సంప్రదించగలరు. సెల్: 8121841370.
NT-311624

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం

• జెన్‌కో ఎస్ఈ రఘురామ్

రామచంద్ర మిషన్ సభ్యులతో కలిసి విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెన్‌కో ఎస్ఈ రఘురామ్

నందికొండ, ఫిబ్రవరి 24 : ధ్యానంతో మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చని జెన్‌కో ఎస్ఈ రఘురామ్ అన్నారు. నందికొండ పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రామచంద్ర మిషన్‌లోని హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడలు, ధ్యానం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని జయించేందుకు ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతకు ముందు హార్ట్‌ఫుల్ నెస్ సభ్యులు విద్యార్థులకు ధ్యానం చేయడం, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడంపై మెళకువలు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య, హార్ట్‌ఫుల్‌నెస్ జోనల్ కోఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి, సెంట్రల్ కోఆర్డినేటర్ సత్యేంద్రప్రకాశ్, స్థానిక రామచంద్ర మిషన్ మేనేజర్ అహల్య, సభ్యులు పాల్గొన్నారు.

ఎడ్ల పందేలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి

తిరుమలనాథుడి కల్యాణం

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 24 : మండలంలోని కోనేటిపురం శివారులో వెలసిన అలివేలు మంగమ్మ సమేత తిరుమలనాథస్వామి కల్యాణాన్ని వేద పండితులు శనివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చిన ఎడ్లతో పందేలను వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి ప్రారంభించారు. పోటీల్లో ఆరు జతలు పాల్గొన్నాయి. పందేలను ప్రజలు తిలకించారు.

పథకం ప్రకారమే గొర్రెల చోరీ : ఎస్ఐ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం శివారులోని గ్రీన్‌సిటీ వెంచర్ పక్కన జరిగిన 110 గొర్రెల చోరీ పథకం ప్రకారమే జరిగిందని ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన చోరీ వివరాలు వెల్లడించారు. చెర్వుగట్టుకు చెందిన రేగట్టి భూపాల్‌రెడ్డి తన వ్యవసాయ భూమి వద్ద 110 గొర్రెలను పెంచుతున్నాడు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌కు చెందిన దొంతుల పవన్‌కల్యాణ్ గత సంవత్సరం నుంచి ఇతని వద్ద జీతం ఉంటున్నాడు. నమ్మకంతో గొర్రెలను అతనికి అప్పజెప్పాడు. ఇదే అదునుగా భావించిన పవన్‌కల్యాణ్, తన స్నేహితుడు సంగారెడ్డి జిల్లా మల్లాపూర్‌కు చెందిన సయ్యద్ అజామ్‌ను పిలిపించుకొని పథకం ప్రకారం గొర్రెల షెడ్డు నుంచి డీసీఎంలో గొర్రెలను అపహరించుకెళ్లారు. భూపాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరుపగా హైదరాబాద్ మండి వద్ద ఇద్దరు కలిసి గొర్రెలను అమ్ముతుండగా పట్టుకున్నారు. వారిని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

బహుమతులు అందుకుంటున్న శ్రీ విద్యాలయం విద్యార్థులు

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో శ్రీ విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

హాలియా, ఫిబ్రవరి 24 : శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో అనుముల మండలం శ్రీనాథపురం శ్రీ విద్యాలయం విద్యార్థులు సీహెచ్ జ్ఞానేశ్వరి, ఎం.విశ్వ, సీహెచ్ హేమంత్, శశాంక్ ప్రతిభ కనబర్చారు. వీరికి హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో జయప్రకాశ్ నారాయణ, ఐటీ కమిషనర్ జీవన్‌లాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. శనివారం విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏడుకొండల్, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

• సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను

నిడమనూరు, ఫిబ్రవరి 24 : ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రుణాలు మాఫీ చేయాలని కోరారు. బ్యాంకు అధికారులు రైతాంగాన్ని రుణ చెల్లింపునకు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రుణమాఫీ పేరిట కాలయాపన చేస్తూ రైతాంగాన్ని తీవ్ర ఒత్తిడి కి గురిచేయడం తగదన్నారు. సాగు నీరు లేక కండ్ల ముందు పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతాంగానికి బ్యాంకు అధికారులు నోటీసుల పేరుతో చేస్తున్న ఒత్తిడి వారిని తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేడు ఎలాంటి ప్రకటన చేయకపోవడం విడ్డూరమన్నారు. రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్, మండల కమిటీ సభ్యుడు కొమాండ్ల గురువయ్య, కుంచం శేఖర్, కోదండ చరణ్‌రాజ్, ముత్యాల కేశవులు పాల్గొన్నారు.

రంజాన్ మాసానికి ఏర్పాట్లు చేయాలి

• మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈద్గాహ్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, ఫిబ్రవరి 24: వచ్చే నెలలో రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈద్గాహ్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 12వ వార్డులో గల ఈ ద్గాహ్‌ను స్థానిక కౌన్సిలర్ అభిమన్యుశ్రీనివాస్, మైనార్టీ కౌన్సిలర్లు, ఈద్గాహ్ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, కౌన్సిలర్లు ఖయ్యూంబేగ్, ఇబ్రహీం, అసద్, ఖలీల్, ఇంతియాజ్, ఈద్గాహ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసుల ఇంట్లో చోరీ

కట్టంగూర్, ఫిబ్రవరి 24 : సాధారణంగా ఇంట్లో దొంగలు పడితే పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. కానీ, మండలంలోని అయిటిపాములలో శుక్రవారం అర్ధరాత్రి పోలీసుల ఇంట్లోనే దొంగలు పడ్డారు. గ్రామానికి చెందిన లట్టుపల్లి సైదమ్మ కుమార్తె స్వప్న, అల్లుడు గణేశ్ ఇద్దరు పోలీసులే. వీరంతా కలిసి నల్లగొండలో గణేశ్ నిర్మించుకున్న నూతన గృహప్రవేశానికి వెళ్లారు. ఇదే అదునుగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వెనుకాల తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేశారు. అందులోని రెండు తులాల బంగారం, రూ.20 వేల నగదు అపహరించుకుపోయారు. విషయం తెలుసుకున్న బాధితురాలు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రైతులపై కాల్పులను నిరసిస్తూ 26న సీపీఐ ధర్నా

నీలగిరి, ఫిబ్రవరి 24 : ఢిల్లీలో ఆందోళన చేపట్టిన రైతులపై కేంద్ర ప్రభుత్వం జరిపిన కాల్పులు, లాఠీచార్జిని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశ సంపద, సహజ వనరులను అదానీ, అంబానీలకు దోచిపెడుతున్న బీజేపీ ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. రైతులపై తూటాలు పేల్చిన మోదీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వెంకటేశ్వరాలయం కమిటీ

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 24 : రెండో తిరుపతిగా పేరుగాంచిన కోదండాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థాన నూతన పాలకమండలి శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. చైర్మన్‌గా గజ్జెల వెంకటేశ్వర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులుగా సైదిరెడ్డి, ఇందిర, వెంకటరమణాచారి, నక్క భిక్షమయ్య, ఇంద్రకంటి లక్ష్మయ్య, బాలబోయిన వెంకటయ్య ప్రమాణ స్వీకారం చేశారు.

బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లేశ్‌నాయక్

దేవరకొండ రూరల్, ఫిబ్రవరి 24: బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని గిరిజానగర్ తండాకు చెందిన నేనావత్ మల్లేశ్‌నాయక్‌ను శనివారం రాష్ట్ర బీజేపీ కార్యవర్గం నియమించింది. ఈ సందర్భంగా మల్లేశ్‌నాయక్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతానికి చెందిన తనకు పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

చెపక్‌తక్రా పోటీలు ప్రారంభం

నల్లగొండ రూరల్, తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ అధ్వర్యంలో అంతర్ జిల్లా జూనియర్, సబ్ జూనియర్ చెపక్‌తక్రా క్రీడలు శనివారం ఎన్‌జీ కళాశాల మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పెరిక సరేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాల నుంచి క్రీడాకారులు 250 మంది పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, ప్రేమ్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, జితేందర్‌నాథ్, ఉపేంద్ర, మల్లేశ్, జగన్నాథ్‌స్వామి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చిట్యాల, ఫిబ్రవరి 24 : మండలంలోని వేంబావికి చెందిన గునగంటి వెంకటేశ్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో శనివారం అతని స్నేహితులు రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. మందుగుల వెంకటేశ్, కుంభం శ్రీను, సాగర్ల నర్సింహ, గురుజ లింగయ్య, ఉయ్యాల పాండు, సుజాత, కవిత, రూప పాల్గొన్నారు.

నాంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తాం

• ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నాంపల్లి, ఫిబ్రవరి 24 : ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలో నిర్మిస్తున్న లక్ష్మణాపురం ప్రాజెక్టు పనులను శనివారం ఆయన పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ దేవాసింగ్, ఎంఈఓ గురువారావు, కోడి శ్రీనివాసులు, పూల వెంకటయ్య, ఎర్రెడ్ల రఘుపతిరెడ్డి, పెద్దిరెడ్డి రాజు, నాగరాజు, పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామికి పూజలు

మర్రిగూడ : మండలంలోని సరంపేటలో స్తంభగిరి లక్ష్మీనర్సింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నర్సింహాచార్యులు, ప్రధానార్చకుడు మారేపల్లి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య బోధించాలి

• రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు

తమ్మడపల్లిలో మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు

మర్రిగూడ, ఫిబ్రవరి 24 : విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు సూచించారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి ప్రాథమిక, అంగన్‌వాడీ, మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలో బాలల హక్కులకు భంగం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాని తెలిపారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, సభ్యులు లక్ష్మీకిరణ్, భాస్కర్, చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా అధికారి గణేశ్, సీడీపీఓ లావణ్యకుమారి, సూపర్ వైజర్ యశోద, రాము పాల్గొన్నారు.

రామలింగేశ్వర ఆలయ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, పక్కన ఎమ్మెల్యే వేముల వీరేశం

రామలింగేశ్వర ఆలయ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నకిరేకల్, ఫిబ్రవరి 24 : రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్, ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం శివాలయంలో నిర్వహించారు. జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కార్యవర్గానికి ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్, బచ్చుపల్లి గంగాధర్‌రావు, ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, కౌన్సిలర్లు గాజుల సుకన్య, చౌగోని రాములమ్మ, కందాల భిక్షంరెడ్డి, గడ్డం స్వామి పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

నకిరేకల్ పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నిరుద్యోగ యువతకు సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించనున్న జాబ్‌మేళా ఏర్పాట్లను శనివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాకు వచ్చే అభ్యర్థులు తమ ధ్రువపత్రాలను తీసుకురావాలని సూచించారు. జాబ్ మేళాలో 60 కంపెనీలకు పైగా పాల్గొంటున్నాయన్నారు. 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని, సెలెక్ట్ అయిన వారికి వెంటనే జాయినింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

గిరిజన నాయకులను విస్మరించారు : ఏఎంసీ మాజీ చైర్మన్

మాట్లాడుతున్న మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్

పట్టణంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పిలువకుండా నిర్లక్ష్యం చేశారని మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, జడ్పీటీసీ లలితాహతీరాంనాయక్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 2015 నుంచి నాటి సీఎం కేసీఆర్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా జీఓ జారీ చేశారని గుర్తుచేశారు. నాటి నుంచి మిర్యాలగూడలో అన్ని పార్టీల నాయకులను జయంతి ఉత్సవాలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది మాత్రం ఎమ్మెల్యే ఇష్టానుసారంగా వ్యవహరించి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, కనీసం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును సైతం ఆహ్వానించకపోవడం శోచనీయమన్నారు. గిరిజనుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో రవినాయక్, శ్రీనునాయక్, వీరానాయక్, వెంకటేశ్వర్లు, రామచంద్రు, శ్రీను, రాందాసు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

అడవిదేవులపల్లి : స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మాడ్గులపల్లి : స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

అడవిదేవులపల్లి/మాడ్గులపల్లి/కట్టంగూర్, ఫిబ్రవరి 24 : అడవిదేవులపల్లి మండలంలోని మొల్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాల, మాడ్గులపల్లి మండలంలోని ప్రాథమికర పాఠశాల, కట్టంగూర్ మండలంలోని రామచంద్రపురం, కట్టంగూర్ సాందీపని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులు, అధికారులుగా విధులు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిపై ఫోర్జరీ కేసు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 24 : పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తిపై రూరల్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ సతీశ్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంంలోని అవంతీపురం గ్రామానికి చెందిన తుర్క పెద్దిరాజు ఈదులగూడెంలో నివాసముంటున్న జెల్లి పుష్పకు ఇంటి స్థలం అమ్మాడు. స్థలానికి సంబంధించి గ్రామపంచాయతీలో నమోదైన కాగితాలను కొనుగోలుదారుకు అందజేశారు. వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్ అవుతుందని వారికి తెలిపాడు. దాంతో కొనుగోలుదారు ఇంటి స్థలం కాగితాలను రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను కోరారు. పరిశీలించిన వారు కొనుగోలు చేసిన స్థలం ఆన్‌లైన్‌లో కనిపించడం లేదని, కారణాలను గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవాలని రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది కొనుగోలుదారుకు సూచించినట్లు తెలిపారు. వాటిని తీసుకెళ్లి అవంతీపురం కార్యదర్శి గాయత్రిరెడ్డికి చూపించారు. పరిశీలించిన ఆమె తన సంతకం ఫోర్జరీ అయినట్లు గ్రహించి పెద్దిరాజుపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT NAKREKAL
OS NO 88 OF 2021
Between:
Chilukuri Ramesh ...Plaintiff
and
Chilukuri Geetha ...Defendant
To,
Chillukuri Geetha, W/o.Ramesh, Age:65 years, Occ: House Holder, R/o. Marrur Village, Nakrekal Mandal, Nalgonda Dist.
Take Notice that the above named Plaintiff filed the above suit against the defendant for Perpetual Injunction respect over the suit schedule land, and same was pending for her appearance. Hence you are hereby directing to appear before the Hon'ble Court either in person or through Advocate on 7-3-2024 at 10-00 AM., otherwise the matter will be decided against you in your absence.
//BY ORDER OF THE COURT//
NARSING VIJAY KUMAR
ADVOCATE-NAKREKAL
9666446606-9985077606